విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 17, మే 2025

హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి

సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలం మలకల వేముల సమీపాన జరుగుతున్నటువంటి హంద్రీ నీవా సుజల స్రవంతి నిర్మాణం పనులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు పరిశీలించారు . అనంతరం మంత్రి మాట్లాడుతూ రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిర్మలా రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో పర్యటనలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని మలక వేమల హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.హంద్రీనీవా పనుల్లో నాణ్యత విషయం లో రాజీపడకూడదు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఆర్డీవో మహేష్ ఇంజనీర్లు సీఈ నాగరాజు, ఈ స్వరూప్ కుమార్, మురళి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ఇతర ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మురళి నాయక్ కుటుంబానికి వైసీపీ కొండంత అండ

విశాలాంధ్ర-గోరంట్ల: భారతీయుల రక్షణ కొరకు, భరతమాత సేవలో తన ప్రాణాలు ధారబోసి, అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ అని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు, శుక్రవారం గోరంట్ల మండలం లోని గడ్డం తాండ పంచాయతీ కల్లి తండాకు చెందిన అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది,మాజీ ముఖ్యమంత్రి, అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల జవాన్ కు నివాళులు అర్పించి, తల్లి జ్యోతి బాయి తండ్రి శ్రీరామ్ నాయక్ కు పరామర్శించి, 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు, ఈ సందర్భంగా మురళి నాయక్ నివాసంలో తల్లితండ్రులు జ్యోతిబాయి ,శ్రీరామ్ నాయక్ కి చెక్‌ను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ , మరియు పెనుకొండ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, చేతుల మీదుగా చెక్ పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసుదేవ నాయక్,మండల కన్వీనర్ వీరనారాయణ రెడ్డి,టౌన్ కన్వీనర్ మేదర శంకర, సీనియర్ నాయకుడు పోతుల రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి పాలే జయ రామ్ నాయక్,ఎంపీటీసీ గుంత పల్లి ఓబుల రెడ్డి, రఘురామిరెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు గంపల వెంకట రమణారెడ్డి ,బూదిలి సర్పంచ్ ఆంజనేయులు, గౌని వారి పల్లి సర్పంచ్ ఆది నారాయణ, పులేరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, కమ్మలవాండ్లపల్లి వెంకటేష్, రవి,పులేరు పంచాయతీ కన్వీనర్ ప్రతాప్ సింగ్, సాయి రామిరెడ్డి, పులేరు వెంకటేష్ ,రాజారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వీర జవాన్ మురళీ నాయక్ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్ జ్యోతిబాయిలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ధర్మవరంలో మంత్రి పర్యటన

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం నియోజకవర్గంలోని పాలు మండలాలలో పర్యటిస్తున్నారని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10:00 గంటలకు బత్తలపల్లిలో ఏర్పాటుచేసిన తాగునీటి సరఫరా ప్రారంభ కార్యక్రమం,ఉదయం 11:00 గంటలకు ధర్మవరం ఇంద్రమ్మ కాలనీలో నూతన రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన, మున్సిపల్ ఓపెన్ సైట్లకు ఫెన్సింగ్, ఎర్రగుంట్ల లో మొక్కల పెంపకం, గాంధీ నగర్ లో బటర్‌ఫ్లై ఫోటో షూట్ ప్రారంభించుట,మధ్యాహ్నం 1:00 గంటకు మల్లినేనిపల్లిలోని మున్సిపల్ వాటర్ పంప్ హౌస్ సందర్శించుట, మధ్యాహ్నం 3:00 గంటలకు ముదుగుబ్బ మండలం నాగారెడ్డి పల్లెలో ఎద్దుల పోటీలను వీక్షించుట, సాయంత్రం 4:00 గంటలకు ముదిగుబ్బ జడ్పీహెచ్‌ఎస్ నందు ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుట,సాయంత్రం 6:00గంటలకు పోతుకుంటలో సంస్కృతి సేవ సంస్థ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్రారంభించుట, నూతనంగా ఏర్పాటు చేయు పార్కు కొరకు భూమి పూజ పలు కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని తెలిపారు.ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర-పుట్టపర్తి: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంతోనే భవిష్యత్తు తరాలు బాగుంటాయని డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలిద్దామని డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయి ఆరామంలో ఆటో డ్రైవర్లకు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలై ఎంతోమంది కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని తెలిపారు. అనంతరం డ్రగ్స్ ను నివారిద్దామని ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సునీత ,సురేష్, ఈగల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఎస్సై కృష్ణమూర్తి, ఎస్ టి ఐ హరిత తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని గౌకనపల్లి, వెలిచలమల, ధనియని చెరువు గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో పార్థసారథి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక,పలు రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని తెలిపారు.కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడి పనులను పరిశీలించారు. క్లాప్ మిత్రాలకు పలు సూచనలు చేశారు. ఈవోఆర్డీ మాధవరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీని వీడి సీపీఐలోకి చేరిక

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని ఉబ్బరవాండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి, వైసిపిని కార్యకర్తలు 11మంది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లోకి చేరిక. వారికి సాధారణంగా దళిత హక్కుల పోరాట సమితి అంజిన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య ఆహ్వానించి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్రేపల్లి వెంకటనారాయణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ బాషా పాల్గొన్నారు. ఉబ్బర వాండ్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

చైర్మన్ పీఠం కోసం అనైతిక చర్యలు

విశాలాంధ్ర-మడకశిర: అక్రమ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించి భయ భ్రాంతులకు గురిచేసి మున్సిపల్ కౌన్సిలర్లను పార్టీలోకి చేర్చుకొని మడకశిర రాజకీయాన్ని అపహాస్యం చేసే విధంగా మున్సిపల్ చైర్మన్ అవిశ్వాస ఎన్నికలను జరిపారని గురువారం వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి,అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. నగర పంచాయతీలో ప్రజా మద్దతుతో 20 సీట్లకు గాను 15 కౌన్సిలర్ సీట్లు వైఎస్ఆర్సిపి గెలిచి చైర్మన్ పీఠాన్ని అధిరోహించిందని అయితే నేడు వైయస్సార్సీపి కౌన్సిలర్లను లొంగదీసుకుని చైర్మన్ స్థానం తమకే అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇలాంటి రాజకీయాలే నడుస్తున్నాయని ఇలాంటి సంఘటనల వల్ల రాజకీయ నాయకుల పట్ల ప్రజలకు నమ్మకం లేకుండా పోతుందని కాబట్టి ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని చట్ట ప్రకారం రాజకీయ పార్టీలు విప్పు జారీ చేసినప్పుడు వాటిని ధిక్కరించిన ఆ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించాలని ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఆర్ఓబి పనులను వేగవంతంగా చేసేలా అధికారులు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కదిరి గేట్లో నిర్మాణం అవుతున్న ఆర్ఓబి బ్రిడ్జి పనులను వేగవంతంగా చేసేలా అధికారులు తగిన చర్యలను చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ఆర్డిఓ కార్యాలయమును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు సమస్యలను ఆర్డిఓ మహేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో దీర్ఘకాలిక ఫైల్స్ కు ముగింపు పలికేలా ప్రత్యేకమైన శ్రద్ధను ఘనపరచాలని వారు సూచించడం జరిగింది. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం యొక్క సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారమయ్యేలా తాను చొరువ చూపుతానని తెలిపారు. ఆర్ఓబి బ్రిడ్జ్ పనులకు సహకరించిన ఇళ్ల బాధితులకు అన్ని విధాలుగా అండదండలుగా తాము ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తాను నిరంతరం అండగా ఉంటానని తెలిపారు. త్వరలో ఆర్ఓబి బ్రిడ్జి పనులు జరిగేలా అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ తో పాటు స్థానిక ఎమ్మార్వో నటరాజ్ పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో జైన్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-కదిరి: పట్టణం లోని జైన్ పాఠశాల విద్యార్థులు సిబిఎస్ఇ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని పాఠశాల సీఈఓ సాగర్, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం 32మంది విద్యా ర్థులు పరీక్షకు రాసారని వీరిలో భవిత 462, సుల్తానా 454,సారా కౌసర్ 446, హర్షద్ 438 లాస్య ప్రియ 435 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరంలోనే వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసినఅధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ

విశాలాంధ్ర-అమరాపురం: మండలంలోని వ్యవసాయ బోర్లు కలిగిన 48 రైతులకు శుక్రవారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు అమరాపురం టిడిపి కన్వీనర్ గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ రైతులకు విద్యుత్ లో వోల్టేజ్ సమస్యపరిష్కరించాలనే ఉద్దేశంతో ట్రాన్స్ఫార్మర్లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, హనుమంతు, రామచంద్రప్ప, వలస నాగరాజు, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, విరుప సముద్రం మంజునాథ్ ,రామ్మూర్తి, లతోపాటు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దొరకిన నగదు పోలీస్ స్టేషన్‌కు అప్పగింత

విశాలాంధ్ర - అగళి : అగళి బస్ స్టాండ్ లో ఆలూడి గ్రామానికి చెందిన నరసింహరాజు, మాలూర అనే విద్యార్థులకు దొరకిన నగదు ను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషనలో అప్పగించారు.అగళి బస్టాండ్ లో ఒక ప్లాస్టిక్ కవర్ లో డబ్బులు బ్యాంక్ పాస్ బుక్ లు దొరకగా సదరు డబ్బులను ఆ విద్యార్థులు అగళి పోలీసులు స్టేషన్ లో ఇవ్వగా పోలీస్ బ్యాంకు పాస్ పుస్తకము మేరకు మహాత్మ గాంధీ మహిళ సంఘము గా గుర్తించి వారిని పిలిపించి విచారించగా గ్యారగుండనహళ్లి గ్రామస్తుడు శివన్న అను వ్యక్తి మహిళ సంఘం డబ్బులు 49310/- అగలి గ్రామీణ బ్యాంక్ నందు కట్టుటకు తెచ్చి న సందర్భంలో అగలి బస్టాండ్ లో పోగొట్టుకొన్నాడు సదరు రాజమ్మ శివన్న కు డబ్బులు పాస్ బుక్ లను ఇచ్చి సదరు ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ లోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ దర్గా సర్కిల్ ఎస్ కే డి సర్కిల్ గాంధీ విగ్రహం తెలుగు తల్లి విగ్రహం సర్కిల్ వరకు శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు, అనేకమంది ఉద్యోగులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భారత సైన్యానికి మద్దతు పలికారు, వందేమాతరం, భారత్ జిందాబాద్ అంటూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఇటీవల ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో పాకిస్థాన్లోని ఉగ్రవాదులను మట్టు పెట్టడం భారత సైన్యానికి మద్దతుగా నిలవడం భారత ప్రజల యొక్క ఆకాంక్షను అలాగే సైన్యానికి దేశానికి మద్దతుగా నిలవడం భారత పౌరుల యొక్క ప్రథమ విధి అని మంత్రి తెలుపుతూ ఇటీవల ఆపరేషన్ సిందూర్లో భారత జవాన్ అగ్ని వీర్, సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన గోరంట్ల మండలం లోని కల్లి తండాకు చెందిన వ్యక్తి మురళి నాయక్ చనిపోవడం బాధాకరమని ఆయన మృతి పట్ల ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వము 50 లక్షల మొత్తము వ్యవసాయ భూమి ఇంటి స్థలము ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 25 లక్షల రూపాయలు, నేను 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి సహాయం చేశామని భవిష్యత్తులో కూడా ఇంకా వారి కుటుంబానికి అండగా ఉంటామని అలాగే పుట్టపర్తి జిల్లా కేంద్రంలో మురళి నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే గోరంట్లలో కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని మనమందరము భారత సైనికులకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్నదని ప్రతి భారతీయ పౌరుడు మన దేశాన్ని మనం రక్షించుకోవడానికి మన సైనికులకు మనం మద్దతుగా నిలవడం మన ప్రథమ బాధ్యత అని తెలియజేశారు, మంత్రితోపాటుగా అధికారులు అనధికారులు ప్రజలు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నంది ప్రయాణం.. తపాలాతో సాధ్యం

విశాలాంధ్ర-లేపాక్షి: దక్షిణ భారత దేశంలోని అతి పెద్ద నంది ఇకనుండి తపాలా పోస్ట్ కార్డు ముద్రతో ఇతర దేశాలకు కూడా లేపాక్షి నంది ప్రయాణం చేస్తుందని ఈరోజు ఎంతో విశిష్టత కలిగిన పోస్టల్ శాఖలో శ్రీకారం చుట్టిన రోజుగా మిగులుతుందని ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకాష్ అన్నారు. శుక్రవారం లేపాక్షిలోని చేతన ఫంక్షన్ హాల్ లో నంది చిత్రంతో కూడిన శాశ్వత తపాలా ముద్రను, దుర్గ వీరభద్రస్వామి ఆలయం పై ప్రత్యేక కార్డులను విడుదల చేసారు.ముందుగా ఇటీవల పహల్గాం దాడిలో వీరమరణం పొందిన మురళీనాయక్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతు లేపాక్షి నంది యొక్క విశిష్టత తపాలా ముద్రణతో ప్రపంచ నలుమూలల విస్తరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లేపాక్షి ప్రతిష్ట గురించి ఆయన తెలియజేసారు. పర్మినెంట్ ఫిక్టోరియల్ కాన్సులేషన్ ద్వారా కార్డులు విడుదల చేయడం చాలా సంతోషంగా వుందని, ఇది లేపాక్షికి ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించారు. లేపాక్షి పోస్ట్ ఆఫీసు నుండి ఏఉత్తరం వచ్చిన ఈ కాన్సులేషన్ ద్వారా ఆ ఉత్తరం వెళ్లడం జరుగుతుందన్నారు. దేశం మొత్తానికి ఈ కార్డులను పంపించ వచ్చన్నారు. ఇటీవల లేపాక్షిని సందర్శించినప్పుడు లేపాక్షి నందికి సంబంధించిన విషయాలపై ఆరా తీసామన్నారు. అందులో భాగంగానే పర్మినెంట్ పిక్చర్ కాన్సులేషన్ కార్డులు విడుదల చేసామన్నారు. ముఖ్యంగా లేపాక్షిలో ప్రాధాన్యత కలిగిన నంది విగ్రహం, కల్యాణ మంటపం, వినాయక విగ్రహం, ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం, సీతమ్మ పాదం, వేలాడే స్తంభం లాంటి పిక్చర్ కార్డులను విడుదల చేసారు. ఈ కార్డులను శుభకార్యాలలకు, స్నేహితులు, ఇతరులకు బహుమతి ఇవ్వవచ్చన్నారు. ఈ కార్డులు స్థానిక పోస్టు ఆఫీసు నందు అందుబాటులో వున్నాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అనంతరం ప్రముఖ కవి సల్లపల్లి చిదంబరరెడ్డి రాసిన లేపాక్షి విశిష్టతను తెలిపే పుస్తకాన్ని వారు 'ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రిజీనల్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ వెన్నం ఉపేంద్ర, పోస్టల్ సూపరిండిండెంట్ విజయకుమార్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కంటి క్యాన్సర్ వ్యాధి ను ప్రాథమిక దశలోనే గుర్తించాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో పట్టణంలోని పలు డాక్టర్లకు ప్రపంచ కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో పాటు వారు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ కంటికి క్యాన్సర్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను వారు తెలియజేశారు. చిన్నపిల్లలకు వచ్చే ముఖ్యమైనది కంటి క్యాన్సర్ అని, సాధారణంగా పుట్టిన బిడ్డ నుండి రెండు సంవత్సరాల వయసు లోపల వారికి, లేదా ఐదేళ్ల వరకు కళ్ళకు వస్తుందని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రుల నుండి వచ్చే జీన్స్ మార్పుల వలన కూడా క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. రెటీనాలో ప్రారంభమై కంటిలోని అన్ని భాగాలకు ఈ వ్యాధి వ్యాపిస్తుందని, తదుపరి కంటి నరము ద్వారా మెదడుకు చేరుతుందని, అప్పుడే అది ప్రాణాంతకం అవుతుందని తెలిపారు. కంటి యొక్క నల్ల గుడ్డులోని కంటిపాపలలో తెల్లటి చుక్కగా కనిపిస్తుందని తర్వాత కంటిలోని మిగతా భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఈ క్యాన్సర్ వ్యాధిని ప్రథమంగా తల్లి గుర్తించే వీలు ఉంటుందని తెలిపారు. గుర్తించిన వెంటనే కంటి డాక్టర్లకు సంప్రదించాలని తెలిపారు. అధునాతనంగా సిటీ స్కానింగ్, ఎమ్మారై స్కానింగ్ ల ద్వారా ఈ వ్యాధి వ్యాపించిన భాగాలను సులభంగా గుర్తించవచ్చునని తెలిపారు. ఈ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించకపోతే కంటిచూపు పోయే అవకాశం ఉందని తెలిపారు. కంటి క్యాన్సర్ ను మందుల ద్వారా, లేజర్ చికిత్స ద్వారా, రేడియేషన్ చికిత్స ద్వారా చేయవచ్చునని తెలిపారు. అందుకే పెద్దలు అన్నారు "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అని తెలిపారు. భయంకరమైన ఈ కంటి క్యాన్సర్ స్వాభావికంగా దానికదే కరిగిపోయే అవకాశం కలదని, కానీ ఆ అవకాశం కోసం ఎదురుచూడడం మాత్రం ఏమాత్రం సమంజసం కాదని వారు స్పష్టం చేశారు.

సార్వత్రిక సమ్మె వాయిదా..

విశాలాంధ్ర-ధర్మవరం: మే నెల 20న జరగబోయే సార్వత్రిక సమ్మె వాయిదా వేయడం జరిగిందని సిఐటియు నాయకులు జెవి రమణ, టి.అయుబ్ ఖాన్, ఎస్హెచ్ భాష ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మే 20న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె ప్రస్తుత దేశ పరిస్థితులకనుగుణంగా. సమ్మె నిర్వహించడం సమంజసంగా ఉండదని జాతీయ నాయకులు తెలపడం జరిగిందన్నారు. సామాజిక పరిస్థితులు బట్టి ఈనెల జరిగే సమ్మెను జూలై 9 వ తారీఖుకు వాయిదా వేయడం జరిగిందని ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలోఎల్ ఆదినారాయణ, ఎం బాబు,బొగ్గునాగరాజు,నాగవేణి ,జయమ్మ, అనిల్ ,దస్తగిరి ,తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సరోజమ్మ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా శుక్రవారం ధర్మవరం మండల కేంద్రం లోని కళా జ్యోతి సర్కిల్ నందు వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు , చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి వివరించడం జరిగిందన్నారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో సరోజమ్మ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా..మాధవిలత వైద్యాధికారి డా..నజీర్ , ఐసిటిసి కౌన్సెలర్ వనమాల, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.భార్గవి , శక్తి మైత్రి మహిళా సంఘం పి.యూ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. నారాయణమ్మ, ధర్మవరం ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్,ఓ.ఆర్.డబ్ల్యూ త్రివేణి, లక్ష్మీ, కవిత, సరస్వతి గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వడదెబ్బకు వీడ్కోలు పలుకుదాం అందరూ ఆరోగ్యంగా ఉందాం

విశాలాంధ్ర-ధర్మవరం: వేసవికాలంలో ప్రజలందరూ వడదెబ్బకు వీడ్కోలు పలకాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 17వ తేదీన వేసవి తాపము పై పోరాటం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని కాబట్టి ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని వారు తెలిపారు. అదేవిధంగా వడదెబ్బకు నివారణ, పాటించాల్సిన పద్ధతులు గూర్చి తెలియజేశారు. తరచూ నీరు త్రాగాలని బయటకు వెళితే నీళ్ల వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో తిరగరాదని, వదులుగా ఉండే లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాలని, మజ్జిగ, కొబ్బరి నీరు, పందరసాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. పక్షులు మూగజీవుల కోసం నీటిని కుండలో ఉంచాలని తెలిపారు. అదేవిధంగా అన్నిచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని, వాతావరణ హెచ్చరికల కోసం యాప్ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

డ్రైవర్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మృతి

విశాలాంధ్ర- నల్లమాడ : మండలం కేంద్రములోని బస్టాండ్ సమీపంలో నివాసం వుంటున్న సీనియర్ టీడీపి కార్యకర్త , మండల డ్రైవర్ యూనియన్ మాజీ అధ్యక్షుడు చదివే శ్రీనివాసులు 48 శుక్రవారం గుండె నొప్పితో బాధపడుతూ మృతి చెందాడు.బంధువులు తెలిపిన వివరాల మేరకు ఉదయం గుండెనొప్పి రావడంతో మెరుగైన ఆస్పత్రి అనంతపురానికి వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతి నికి ముగురు కుమార్తెలు వున్నట్లు తెలిపారు. కుటుంబం యజమాని మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం ఆ కుటుంభాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన నిమ్మల శ్రీధర్

విశాలాంధ్ర-గోరంట్ల: కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మని అనంతపురం శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర రావుని మర్యాద పూర్వకంగా గోరంట్ల మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ మరియు మాజీ సర్పంచ్ నరేష్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఉత్తమ్ రెడ్డి, తదీతరులు కలిశారు.

సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని పాముదుర్తి గ్రామం నందు శుక్రవారం సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో హోమియోపతి డాక్టర్లు గిరీష్, పద్మావతమ్మ ఆధ్వర్యంలో మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పులు, థైరాయిడ్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా కిడ్నీ క్యాన్సర్, పెరాలసిస్, తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో శుక్రవారం బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజీ పై దోమల ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు పగటిపూట మాత్రమే కుడతాయని కావున పరిసర ప్రాంతాల్లో దోమలు వ్యాపించకుండా ప్రజలందరూ జాగ్రత్త పడాలని తెలిపారు. తీవ్రమైన జ్వరం రావడం, జ్వరం తొందరగా తగ్గకపోతే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణయ్య, హెల్త్ సూపర్వైజర్ లింగా రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి శంకర్ ,వైద్య సిబ్బంది రాధా, అనిల్ కుమార్, మురళి, హబిడ్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రపంచ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ధర్మవరం పట్టణ ప్రజలకు ర్యాలీ రూపంలో అవగాహనను ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ నిర్వహణలో డెంగ్యూ వ్యాధి -దాని నివారణపై పలు విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ.. డాక్టర్ సెల్వియా సల్మాన్, డాక్టర్ చెన్నారెడ్డి, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ శ్రావణి, సబ్ యూనిట్ మలేరియా అధికారి జయరాం నాయక్ తో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,సి ఓ డబ్లు వారు పాల్గొన్నారు.

సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయుటలో ఎంతో సంతృప్తి, సంతోషం ఉందని శ్రీ సత్యసాయి సేవా సమితి గాంధీ నగర్ కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని 370 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను డాక్టర్లు, నర్సుల చేతుల మీదుగా అందజేశారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్ లను కూడా పంపిణీ చేశారు. నంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు తరఫున సత్యసాయి సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 17, మే 2025

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి సమస్య పరిష్కరించండి..

రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి

విశాలాంధ్ర-రాప్తాడు : రాప్తాడు, ధర్మవరం నియోజక వర్గాలలోని రైల్వే సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రైల్వే మంత్రి సోమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థను మంత్రి సోమన్న ఎంతో ఆప్యాయంగా పలుకరిం చారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే సునీత వినతిపత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి

గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుం టారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్లు, స్కూల్ పిల్లలు, రోజు కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 2 వందల కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతోపాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి గజమాలతో సత్కారం

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని సంజీవ్ నగర్ లో ఫస్ట్ రోడ్‌లో ఉన్న ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి నివాసం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అంబేద్కర్ కాలనీకి చెందిన తెలుగుదేశం నాయకుడు బోసి పరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డిని ఘనంగా గజమాలతో సత్కరించారు. అనంతరం వేల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి జై అంటూ నినాదాలతో ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా 101 కేజీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు బోసి పరమేష్ మాట్లాడుతూ మా ప్రియతమ

నాయకుడు ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, రాబోవు రోజుల్లో మరలా మరలా ఎమ్మెల్యేగా గెలుపు పొంది, రాజకీయాలలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా టీడీపీ నాయకులకు కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలు ఆశ్రమాలలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం యాడికి మండల కేంద్రంలో జెసి ఫ్యామిలీ వీరాభిమాని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమాల్లో కేకు కట్ చేసి వృద్ధులు జేసీ అస్మిత్ రెడ్డికి ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గండికోట లక్ష్మణ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

వాయునాళంలో కణితి.. పనిచేయని ఊపిరితిత్తులు

వృద్ధుడికి గాలి ఆడక విపరీతమైన ఆయాసం

సంక్లిష్టమైన చికిత్సతో నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు

విశాలాంధ్ర-అనంతపురం: నగరానికి చెందిన కేశవరెడ్డి అనే 64 ఏళ్ల వృద్ధుడికి ఏడాది నుంచి విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తున్నాయి. 20 రోజుల నుంచి జ్వరం రావడం, బరువు తగ్గిపోవడంతో పాటు ఆయాసం కూడా విపరీతంగా పెరిగింది. ఏమాత్రం ఊపిరి కూడా అందని పరిస్థితుల్లో అతడు కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతనికి పరీక్షలు, చికిత్స చేసిన లికన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్ట్ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.

వైభవంగా శ్రీవారి సూర్యప్రభ వాహన సేవ

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నహెూబిలంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం సూర్యప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ప్రత్యక్ష దైవమైన సూర్యనారాయణుని ఆదిమధ్యాంతరహితుడిగా పేర్కొంటారు. సూర్యారాధన వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ వాహనంలో స్వామివారిని దర్శించుకుంటే మంచి ఆరోగ్యం ప్రసాదిస్తారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు, ఉత్సవ దాతలు ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా రజతోత్సవ వేడుకలు

శ్రీ షిరిడి సాయిబాబా సేవ సమితి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ షిరిడి సాయినాథ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్టాపన జరిగి 25 సంవత్సరాలు జరిగిన శుభ సందర్భంగా రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వీరనారాయణ, రామలింగయ్య, సూర్యప్రకాష్, టి సి నారాయణ రెడ్డి, జలదంకి సూర్యనారాయణ, రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆలయములో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జూన్ నెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రధాన పురోహితులు వేదమూర్తి, బ్రహ్మశ్రీ పంచాంగం, నాగ ప్రసాద్ శర్మ వీరి సహచరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. జూన్ రెండవ తేదీ గణపతి పూజ ప్రారంభంతో, మూడవ తేదీ గంగ పూజా యాగశాల ప్రవేశం కలసస్థాపన జపములు, గణపతి, దీక్ష హెూమం, నాలుగవ తేదీన వేద పారాయణ, నవగ్ర హ, సుబ్రహ్మణ్య, ధన్వంతరి హెూమాలు, ఐదవ తేదీన ప్రాణ ప్రతిష్ట స్థాపన, స్వామివారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, వివిధ హెూమాలు, మహా కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తదుపరి వందల సంఖ్యలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మూడవ నూతన దేవాలయముగా శివాలయమును ప్రారంభిస్తున్నామని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ప్రయాణికుల పట్ల

నిర్లక్ష్యమెందుకు..?

విశాలాంధ్ర-ఆత్మకూరు :అనంతపురం - కళ్యాణ దుర్గం రహదారిపై రాకపోకలు సాధించే ఆర్టీసీ బస్సులలో కొందరు సిబ్బంది ప్రయా ణికులు పట్ల కనీస గౌరవం లేకుండా ప్రవర్తిస్తుండడం ప్రయాణీకులను విసుకోవడమే తమ పనిగా పెట్టుకున్నట్లు ఉందని పలువురు వాపోతున్నారు. తమకు తెలిసిన వారు లేదా సంస్థలో పనిచేసే సిబ్బంది ఎక్కడ బస్సు ఆపిన నిలుపుతారని ప్రయాణికుడు బస్టాప్ లో ఉన్నా కొన్నిసార్లు ఆపకుండా పోతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఆత్మకూరు అనంతపురం మధ్య పది చోట్లకు పైగా స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి. బస్సులో ముందర సీట్లు అన్ని భర్తీ అయితే కండక్టర్ ముందున్న బెర్త్ సీట్ లో ఎవరినీ కూర్చొనివ్వరు. వెనకాల సీట్లు ఉన్నాయి ఇక్కడి నుంచి లేచిపోండి అంటుంటారు. నీవు లేవక పోతే బస్సు దిగిపో అంటారు. సాధారణంగా వయస్సు మళ్ళిన ఏ ప్రయాణికుడైనా ముందర కూర్చోవాలనుకుంటాడు. వెనకాల సీట్లో కూర్చోవడానికి ఇబ్బంది పడేవారు నిలబడడానికైనా ఆసక్తి చూపుతారు గాని వెనకాలకు వెళ్లి కూర్చో లేరు. సీనియర్ సిటిజనులకు సీట్లు బస్సులో కేటాయించినా ఆ సీట్లలో అర్హులు కూర్చున్న దాఖలాలు లేవు సీనియర్ సిటిజన్‌కు కేటాయి ంచిన సీట్లలో ఇతరులు కూర్చున్నా వారిని ఖాళీ చేయించి సీనియర్ సిటిజన్లను గౌరవించిన పాపాన పోలేదు. ఆ సీను ఇంతవరకు ఎవరూ చూడలేదు. ఎటు తిరిగి ప్రయాణికులపై కసురు కోవడం తప్ప ఆర్టీసీ సిబ్బంది వేరే ఆలోచన చేయడం లేదని ప్రయాణికులు ఆవేదన చెందు తున్నారు. కళ్యాణదుర్గం డిపోకు చెందిన ఒకరి ద్దరూ మహిళా కండక్టర్లు నిత్యము ప్రయాణి కులను కసురుకోవడం అలవాటు కలిగి ఉన్నా రంటున్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పక్కన గతంలో పోలీస్ క్వార్టర్స్ ఉన్న స్థలాన్ని ఆర్టీసీకి కేటాయించినా ఆ బస్టాండ్ లోకి బస్సులు వెళ్లే సందర్భం అరుదు. ఎవరైనా ఎప్పుడైనా స్టాండ్ కండక్టర్ వస్తే మాత్రమే బస్సులు బస్టాండు లోనికి వెళ్తాయి. స్టాండ్ కండక్టర్ లేకుంటే బస్సులు లోనికి వెళ్ళవు. గ్రామం నడిబొడ్డున బస్టాండు ఉన్నా బస్సులు లోనికి వెళ్లే అలవాటు లేదు. దాంతో బస్టాండు నిరుపయోగం అయిం దని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. బస్సులు బస్టాండులోకి వెళ్ళని కారణం గా కొందరు అత్యవసర సమయాలలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఊరి బయట బస్సులు ఆపించిన సందర్భాలు అనేకం. బస్టాండ్ అసౌక ర్యంగా ఉంటుంది. ప్రయాణికుల పట్ల అసహ నం వ్యక్తం చేసే సిబ్బందిని కాకుండా ఓర్పు కలిగి ఉన్న సిబ్బంది ఉంటే మేలని ప్రయా ణికులు కోరుకుంటున్నారు. కొన్ని సందర్భాలలో బస్సులోని సిబ్బందిని చూసి బస్సులు ఎక్కకుండా ఆటోలో ప్రయాణికులు ప్రయాణించిన సందర్భాలున్నాయి. ఆర్టీసీ సిబ్బందికి కార్పొరేషన్ కాకుండా గత ప్రభుత్వం వేతనాలు నిర్ణయించినందున మా వేతనాలు మాకు వస్తాయిలే అనే ధోరణిలో ఉన్నారని ఆర్టీసీ మీది మాది మన అందరిదీ అనే మాట విస్మరించారని ప్రజల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రయాణికులే మన నిధి వారికి సీట్లు ఇచ్చి గౌరవించడం మన విధి అనే నినాదాలు గతంలో ఆర్టీసీ బస్సులలో ఉండేవని ఇప్పుడు అవన్నీ చెరిపేసారని ప్రజా సేవయే మా కర్తవ్యం వంటి నినాదాలు బస్సులలో మృగ్యమైనాయని పలువురు పేర్కొంటున్నారు.

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా

నేడు అనంతపురంలో ర్యాలీ

విశాలాంధ్ర-కణేకల్లు : ఆపరేషన్ సింధూర విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కనేకల్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్లస్టర్ఆనందరాజు, బిటి రమేష్ చాంద్బాషా తెలిపారు. ఆపరేషన్ సింధూర విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 17వ తేదీన శనివారం అనంతపురంలో తిరంగా ర్యాలీ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17వ తేదీన ఉదయం ఏడు గంటల 30నిమిషాలకు ఈ ర్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ,మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతపురంలో ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మోడీ నాయకత్వం పటిమ సాయుధ దళాల కార్యక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. మన దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మనమంతా మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు ప్రజాసం ఘాలు మాజీ సైనికులు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మండల కన్వీనర్ లాలెప్ప,క్లస్టర్ ఆనంద రాజు, చాంద్ బాషా, బిటి రమేష్ , కవిటి మాబు, మరియప్ప, మిల్ చంద్ర, టౌన్ కన్వీనర్ అనిల్ మేము సైతం కూడా పాల్గొంటామని తెలిపారు.

వాహనం ఢీ.. మహిళకు గాయాలు

విశాలాంధ్ర-కూడేరు: అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై కమ్మూరు సైనిక్ పురం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. కూడేరు నుంచి అనంతపురానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న కూడేరు కుచెందిన మెడకల్ స్టోర్ రమేష్ వారి భార్య విజయలక్ష్మి(44) బళ్లారి నుంచి అనంతపురానికి వెళ్తున్న ఏపీ 39 7922 కారు ఓవర్ టేక్ చేసే సమయంలో టూవీలర్ను గుద్ధి వెళ్లిపోయింది. ఈ సమయంలో బైక్ లో ఉన్న విజయలక్ష్మి కు తీవ్ర గాయాలయ్యాయి . ఉరవకొండ నుంచి వస్తున్న కారు వారిని చూసి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కన్సల్టెంట్‌తో పరిశీలన

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ తోపాటు మార్కెట్ సముదాయ భవనాలు నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ప్రత్యేకంగా కౌన్సలెంట్ టీం సభ్యులు ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్ మార్కెట్ సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు కౌన్సిలర్లు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా వచ్చిన కన్సల్టెంట్ షబ్బీర్ కు, మార్కెట్ గురించి అక్కడ ఉన్న వ్యాపారస్తులు అధికారులు వివరాలు తెలిపారు. హిందూపురం జిల్లా కేంద్రం అవుతుందని ఊహించి అనేకమంది మున్సిపల్ కాంప్లెక్స్ సముదాయాన్ని ఎక్కువ గుడ్ విల్ వెచ్చించి సొంతం చేసుకున్నారన్నారు అయితే ఇక్కడున్న స్థానిక కారణాలవల్ల వ్యాపారాలు ఎవరు తమ షాపు రూములు తెరిచి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేకపోతున్నారన్నారు. తోపుడుబండ్లు విపరీతంగా మార్కెట్ చుట్టూ వ్యాపారాలు కొనసాగించడం హెూల్సేల్ మార్కెట్ వారు పరిగి బస్టాండ్ లో షెడ్లు వేసుకోవడం ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్ కు వ్యాపారస్తులు తమ గదులు తెరవడం లేదని, నెలలు తరబడి ఇప్పటికే బాడుగులు బకాయిలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో దీని ప్రక్షాళన చేయాలని కన్సల్టెంట్ ద్వారా సూచనలు తీసుకొని పరిష్కార మార్గం తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. జటిలమైన సమస్య త్వరలోనే పరిష్కారం కాగలదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, అయూబ్ నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈ. జనార్ధన, ఆనందరాజు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో శుక్రవారం బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజీ పై దోమల ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు పగటిపూట మాత్రమే కుడతాయని కావున పరిసర ప్రాంతాల్లో దోమలు వ్యాపించకుండా ప్రజలందరూ జాగ్రత్త పడాలని తెలిపారు. తీవ్రమైన జ్వరం రావడం, జ్వరం తొందరగా తగ్గకపోతే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణయ్య, హెల్త్ సూపర్వైజర్ లింగా రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి శంకర్ ,వైద్య సిబ్బంది రాధా, అనిల్ కుమార్, మురళి, హబిద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనం ముఖ్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పౌష్టిక ఆహారం అవసరం అని డాక్టర్ జోష్న పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మరొక డాక్టర్ ముని చంద్రిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు

శుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మూడు పద్ధతులు పాటించాలని ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి విలువలను శుభ్రం చేయడం, వాటిని తొలగించడం, నీరు ఉన్న పాత్రలపై మూతలు పెట్టడం, ప్రతివారం డ్రై డే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని అవగాహన కల్పించారు. దోమల వల్లే డెంగ్యూ, ఇతర విష జ్వరాలు వ్యాపిస్తాయన్నారు. దోమల నుంచి రక్షణ కొరకై దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వల్ల కూడా దోమలను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, ఎస్ యు ఓ రమణయ్య, సూపర్వైజర్ చంద్రకళ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపీవో మంజునాథ్‌ని సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - అగళి : ఇటీవల ఎపీవోగా మంజునాథ్ పదవి బాధ్యతలు చెప్పట్టిన విషయం తెలిసిందే, అయనను శుక్రవారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకేంచుయాదవ్ కలిసి ఘనంగా సన్మానించారు. మండలంలో ఉపాధి హామీ పథకంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.